859) లలిత / కానడ

ప॥ ఈతని మూలమే పో యిలగల ధనములు । ఈతడు మాకు గలడు యెంత లేదు ధనము ॥

చ॥ విరతి మాధనము విజ్ఞానమే ధనము । మఱిగినతత్వమే మాధనము ।
పరము మాధనము భక్తే మాధనము మా । కరిరాజవరదుడే కైవల్యధనము ॥

చ॥ శాంతమే మాధనము సంకీర్తనే ధనము । యెంతైనా నిశ్చింతనే ఇహధనము ।
అంతరాత్మే మాధనము హరిదాస్యమే ధనము । యింతటా లక్ష్మీకాంతు డింటిమూలధనము ॥

చ॥ ఆనందమే ధనము ఆచార్యుడే ధనము । నానాట పరిపూర్ణమే ధనము ।
ధ్యానమే మా ధనము దయే మాధనము । పానిన శ్రీవేంకటాద్రిపతియే మాధనము ॥